
# జాతర

*

రచన: శ్రీ ఎస్. భవానిరాజ్



జాతర అరుపులు ఆ ప్రాంతంలో ప్రతిధ్వనిస్తున్నాయి.

విష్ణువర్ధన్ ఠీవిగా జీపులోంచి క్రిందికి దిగాడు. అతని కళ్ళు ఎఱ్ఱగా వున్నాయి. ఆకాశంలో ఇరవై కళ్ళు పైకి లేచి ఉన్నాయి. వధ్యస్థానంపై వున్న జంతువును చావ గొడుతున్నా యా కళ్ళు. జాతర! కసిగా పెదవి కొరు క్కున్నాడు వర్ధన్. అమాయకమైన జంతువును జాతరకు రెండు రోజుల ముందు పసుపు కుంకుమ పూసి ఊరంతా డావు దెబ్బలు కొడుతూ వూరేగించి జాతరకు దాన్ని చిరగ్గొట్టి ఆఖరున దాని తల నరుకుతారు పాపాత్ములు. తన వూరులో పెరగలేదు. కానీ తాను ఎన్నోసార్లు ఈ ఘోరాన్ని చూసాడు. ఈ పాపాన్ని ఆపా లనుకొన్నాడు. కానీ తన కప్పుడా శక్తి లేదు. కానీ ఇప్పుడుంది. అందుకే ఈ ఘోరాన్ని ఆపాలి. ఆపండీ దారుణం. దాదాపు రంకె వేసాడు వర్ధన్. మీరు మనుషులేనా! అసలు మీకు మాన వత్వం వుందా! ఆ పదానికి అర్థం తెలుసా! అహింసకు ప్రతినిధి భారతదేశం. ఇరవై ముప్పై మంది కర్రలతో అమాయకమయిన ఈ జంతువును హింసించి మీరు పొందే ఆనంద మేమిటి? రాతియుగం నాటి మనుషులకు మనం ప్రతిరూపాలం అని నిరూపించుకుంటున్నారు. ఆవేశంతో ఊగిపోతూ చెప్పకు పోతున్నాడు వర్ధన్. వినేవారి గుండెలు దడదడ లాడుతున్నాయి. వర్ధన్ని చూసి కాదు. ఇలాంటి ఆవేశపరుల్ని ఎందర్ని చూసారో వారు. కానీ వాళ్ళు భయ పడుతున్నది వర్ధన్ హోదా చూసి. అవును అతను కలెక్టర్. జిల్లా కలెక్టర్. "జంతు వధ నిషేధం" అనే సూత్రాన్ని తు. చ. తప్పకుండా ఆచరించడానికి నిశ్చయించుకొన్న వ్యక్తి. తమకేం శిక్ష పడుతుందో! అందరూ ఎవరికి వారు జారుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

అప్పటికే సగం చచ్చిపోయిందా బర్రె. ఆప్యాయంగా దాన్ని లేవనెత్తాడు వర్ధన్. దాని వీపును ఆప్యాయంగా నిమురుతూ, "లే, నీ కిక విముక్తి వచ్చింది" అంటూ ఠీవిగా ముందుకు అడుగు వేసాడు. ఎదురుగా గ్రామశక్తి ఎరుపు కన్నులతో మిరుమిట్లు గొలుపుతూ భయంకరంగా ఉంది. ఆ గ్రామ దేవతను చూస్తే అసహ్యం వేసింది వర్ధన్‌కు. తన సృష్టిని తాను బలి గొనాలని ఏ దేవతా అనుకోదు. దేవత అనే చల్లని పేరు ఈ పాషండ హృద యురాలికా మనం ఇవ్వ గలిగేది. అసలు పాషండత ఎక్క డుంది? మానవ హృదయంలోనా! అతడు సృష్టించు కొన్న రాతిబొమ్మ దేవుడులోనా! అంతలోనే జ్ఞాపకం వచ్చింది వర్ధన్‌కు. తనో జిల్లాకి కలెక్టర్. ప్రజల సాంప్ర దాయాలని, ఆచారాలను గౌరవించాలి. క్షణాలమీద గుమ్మడి కాయ తెప్పించబడింది. గుమ్మడికాయను అదే గ్రామ దేవత ఎదుట నాలుగు ముక్కలు చేయమన్నాడు వర్ధన్. గుమ్మడికాయ నాలుగు ముక్కలయింది.

తనో మంచి సాంప్రదాయాన్ని ప్రోత్సహించ గలిగా నన్న తృప్తితో ముందుకు కదిలాడు వర్ధన్. జాతర పూర్తయింది. అంతకు ముందే బలి అయిన దాదాపు రెండు వందల పొట్టేళ్ళ రక్త తర్పణంతో, ఒక గుమ్మడి కాయ పగుల గొట్టడంతో, జాతర నిర్వాహకులకు తృప్తి


వార్నింగ్ ఇచ్చి బయలుదేరాడు వర్ధన్. గాయపడిన బర్రెను పశువైద్యశాలలో చేర్చాడు. పాపం జాలిగా చూపిందది వర్ధన్‌వైపు.

* * *

జాతర దాదాపుగా క్రీస్తుకు పూర్వం నుంచి వస్తున్న మూఢ సంప్రదాయం. ఈ జాతర పదిహేను రోజుల ముందు చాటింపుతో ప్రారంభమవుతుంది. అందరూ గ్రామదేవతలకు తమ మొక్కుబడులను జంతు బలుల ద్వారా సమర్పించుకొంటారు. దొంగతనంగా ఒక బర్రెను కొంటారు. అంటే దీన్ని జాతరలో బలి ఇస్తాము, అని కొనే సమయాన ఆ బర్రె యజమానికి చెప్పరు. దాన్ని డబ్బులతో కిరీటంతో ఊళ్లోని ప్రతియింటికి చూపెడుతూ త్రిప్పుతారు. చివరరోజు దాన్ని దాదాపు కర్రలతో చావ బాది చిత్రహింసలకు గురిచేసి ఆఖరున దాని మెడను తెగ నరుకుతారు. ఒక చిన్న పొట్టేలు పిల్లను పొట్టలో పొడిచి దాని ప్రేగులను మెడలో వేసికొని బర్రె నెత్తురుతో అన్నం కలిపి పొలాలమీద చల్లుతారు. ఇదేకదా మన ప్రాచీన సాంప్రదాయం విమలా! బాధగా అన్నాడు వర్ధన్.

తమ కింకా పసిపిల్లాడి మనస్తత్వం పోలేదు మహానుభావా! మీ రీవాళ జాతర నాపినంత మాత్రాన ఇక ఎప్పుడు జరగదనుకుంటున్నారా! ఇవాళో రేపో తిరిగివాళ్ళు జాతర చేస్తారు. ఈ బర్రె కాకపోతే మరొక బర్రె. పిచ్చి వర్ధన్. డోన్ట్ ప్రీచ్ ఓవర్ హెడ్స్: మీరు ఆ బర్రెను ఎవరికో ఇచ్చేస్తారు. ఎందుకు? అది ఎవరికైనా జీవనోపాధిని కల్పిస్తుందని. కానీ అది చివరికి కసాయి మార్కెట్‌కూ చేరుకుంటుంది. దాన్ని ముసలతనంలో ఎవరు భరిస్తారు. అది వట్టిపోయాక దాన్ని ఎవరు భరిస్తారు? మొన్న మధ్య పేపరులో చదివాను నేను. మన బర్రెమాంసం ఎక్స్‌పోర్ట్ బాగా లేదని త్రిప్పి పంపేసారట. మనం అహింసకు పేరొందిన వాళ్ళం. కానీ అది పూర్వం, ఇప్పుడు కాదు. మనకు మిగిలింది ప్రాచీన కీర్తి కిరీటం మాత్రమే. వాస్తవ సమకాలీన నైతిక దృక్పథం కాదు.

ఈ వాదం ఎందుకు కాని విమలా, నేను ఫీల్డ్ సర్వేకి వెడుతున్నాను. తిరిగి రాలేక పోవచ్చు. నాకోసం ఎదురు చూడకు! బూట్లు టకటక లాడించుకుంటూ వెళ్ళిపోయాడు వర్ధన్. వర్ధన్ యువార్ సిన్సియర్. కానీ సిన్సియారిటీ

Metropolitan

Wet Grinders

SIZE

1- LITRE

TO

20- LITRES

; Manufacturers :

Phone : 32396

Metropolitan Industries

72, SASTRY ROAD : : COIMBATORE– 641 009.

నిన్ను రిగార్డ్ చేస్తుందా! వాచ్‌మన్ దగ్గర్నుంచి జిల్లా కలెక్టర్‌దాకా ఎన్ని పనులు నువ్వు ఒక్కడివి చెయ్యగలవు. ధర్మ నిర్వహణకోసం తన క్రింది బాధ్యతలను మోస్తున్న భర్తను చూసి బాధగా ఆవేదనగా నిట్టూర్చింది విమల.

వర్ధన్ ముందు నవ్వింది తను. కానీ వాస్తవానికి తను మాత్రం ఇట్లాంటి ఇన్సిడెంట్స్ చూస్తే చలించి పోదూ! తెల్లని చెక్కిళ్ళపై కన్నీళ్ళు జాలువారాయి. మెర్క్యురీలైట్లు అప్పుడే ఆగాయి. వర్ధన్ రాత్రికి కూడా రాడేమో నన్న అనుమానాన్ని ధృవపరుస్తూ.

• • •

ఫీల్డ్ సర్వే పూర్తయింది. పొలాల వివాదానికి సంబంధించి ఒక సమగ్ర వ్యూహకు వచ్చాడు వర్ధన్. అది రాజకీయ కుతంత్రాలతో. కుట్రలతో కూడుకున్నది. ఏది ఏమయినా తను న్యాయం చెయ్యాలంటే తనవంతు కర్తవ్యాన్ని తను నిర్వహించాలి.

తిరిగి జాతర అరుపులు. బహుశ పొలాలమీద బలి చల్లుతూ మెడలో ప్రేగులు భయంకరంగా వ్రేలాడ దీసుకొని తాగి వున్న తలారి రంకెలు. ఓలిని పొలాంమీద చల్లుతున్నారు. పంటలు బాగా పండాలని. జాతర: మళ్ళా జాతర జరిగింది. తను ఇంతకు ముందు జాతర నాపిన ఊరి హద్దులో వున్నాడు. అంటే మళ్ళీ .... .... అడవి పెదవులు కోపంతో అదిరాయి. కళ్ళు ఎర్రబడ్డాయి. పువ్వు పువ్వులాంటి వెన్నెల్లో మరో అమాయక జీవి ఆక్రందన అడవి చెవుల్లో ప్రతిధ్వనిస్తోంది.


ఏం జరిగింది తన కళ్ళముందు. ఓలిని పొలాం మీద చల్లి ఊళ్ళోకి వెళ్ళిపోయ్యారు తలారి తన సహచరులతో. గ్రామ సరిహద్దు దాటాడు వర్ధన్. కలెక్టర్ వచ్చినా ప్రధాన మంత్రి వచ్చినా మన జాతర ఆగదు. ఎవరో అంటున్నారు.

పాపం కష్టపడి వైద్యం చేయించాడురా! ఆఖరకు ఆయన బర్రెను ఆరువందల రూపాయల డబ్బును కూడా మనకే ఇచ్చాడు. అంటే జాతర ఖర్చు కూడా ఇచ్చి మనల్ని జాతర తిరిగి చేసుకోమన్నారు.

బుర్ర తిరిగిపోయింది వర్ధన్‌కు. వాట్ ఆయాం హియరింగ్! నేను బర్రె నిచ్చింది ఈ మూర్ఖ మనుషులకా! తను బ్రాహ్మడి నన్నాదే, మరి బ్రాహ్మడు ఈ పని! హౌ హారిబుల్. కులమేదయినా మతమేదయినా ఈ సంస్కారం వ్రేళ్ళతో కూరుకొని పోయింది సమాజంలో. తల పట్టుకొన్నాడు వర్ధన్ సమాధానం దొరకక. అప్పుడన్పించింది వర్ధన్‌కు విమల వచ్చి నిజం చెప్పిందని!


ఎలెక్ట్రిక్ మోటార్లను జాగ్రత్తగా కాపాడుకొనుటకు
మీ... మా స్విచ్చులు, స్టార్టర్‌లనే ఉపయోగించండి.

OEX



మీరు...

మోటార్లు కొనేముందు
వాటిమీద "దీలక్సు"
గుర్తున్నదా
అని చూచి కొనండి.

ISI
IS : 3538

ఆంధ్రప్రదేశము నుంచి ఏజంట్లు మరియు
డిస్ట్రిబ్యూటర్లు దరఖాస్తు కోరబడుచున్నాము.

.... .... .... .... .... .... .... .... ....: వివరములకు : .... .... .... .... .... .... ....

Phone : 30165

**Delux Foundry**

PATEL ROAD COIMBATORE - 641 009